ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లిన వచ్చిన వారిని సన్మానిస్తున్న బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి

ఎమర్జెన్సీని ప్రజలు మరచిపోరు

మన్సూరాబాద్, జూన్ 25: ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీ విధించిన రోజును ప్రజలు ఎప్పటికీ మరువలేరని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి తెలిపారు. జూన్ 25, 1975న దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీని విధించి ప్రజల హక్కులను కాలరాసిందంటూ ఆరోపిస్తూ మంగళవారం రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌లోని ఎంఈ రెడ్డి గార్డెన్‌లో ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించకుండా తన ప్రధానమంత్రి పదవిని కాపాడుకునేందుకు నాడు ఇందిరాగాంధీ దేశంలో 21 నెలల పాటు ఎమర్జెన్సీ విధించిందన్నారు. ప్రజల హక్కులను కాలరాయడమే కాకుండా పత్రికా స్వేచ్ఛను హరింపజేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు భూస్తాపితం చేస్తారని తెలిపారు. ఎన్‌డీఏ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని.. రిజర్వేషన్లు రద్దు అవుతాయని కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విష ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన విష ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ 75 సార్లు రాజ్యాంగాన్ని సవరించిందని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు వెళ్లిన పలువురిని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సన్మానించారు. అనంతరం నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి, రంగా నర్సింహాగుప్తా, నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, ఆదినారాయన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎమర్జెన్సీ కాలంలో జైలు జీవితం గడిపిన నగర మాజీ డిప్యూటీ మేయర్ జి.సుభాష్ చందర్జీకి శాలువా కప్పి సన్మానిస్తున్న బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కందికంటి శ్రీధర్, సెక్రటరీ నందకుమార్, శ్రీహరి. – సైదాబాద్, జూన్ 25

సమన్వయంతో పనులు చేయాలి

- వరదనీటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి
- క్యాంపు కార్యాలయంలో సమీక్ష చేసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, జూన్ 25: అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో పూడికతీత పనులతో పాటు వర్షాకాలంలో ఎలాంటి వరదనీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. కొన్ని రోజుల క్రితమే జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజినీర్ జియాఉద్దీన్‌తో సమావేశమై నియోజవకవర్గంలోని పలు సమస్యలు వివరించామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అధికారులు అన్ని విభాగాల వారిని సమన్వయం చేసుకుని పనులు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇక్కట్లు లేకుండా చూడాలని కోరారు. గతంలో నిర్మించిన ఎస్ఎన్‌డీపీ, బాక్స్ డ్రెయిన్‌తో చాలా వరకు ముంపు సమస్యలు తీరాయని తెలిపారు. నూతన డ్రెయిన్ల నిర్మాణాల్లో ఎత్తుపల్లాలు సరి చూసుకుని పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు రమేశ్ బాబు, దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సహకారం.. ఎమ్మెల్యే కృషితో..

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రిజర్వాయర్ల ఏర్పాటు
- ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాజీ సీఎం కృషి మరువలేనిది
- తాగునీటి రిజర్వాయర్లను పరిశీలించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు



కుర్మల్‌గూడ జేఎన్ఎన్ యూఆర్ఎంలో కాలనీలో మంచి నీటి రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు

బడంగ్‌పేట, జూన్ 25: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే తాగునీటి దాహార్తిని తీర్చేందుకు రిజర్వాయర్ల నిర్మాణం చేయడం జరిగిందని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ తెలిపారు. కుర్మల్‌గూడ (జన్నారం కాలనీలో నిర్మాణంలో ఉన్న తాగునీటి రిజర్వాయర్‌ను కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్, ఏనుగు రాంరెడ్డి, శివకుమార్, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ బడంగ్‌పేట అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బోయపల్లి శేఖర్‌రెడ్డి, రమేశ్ తదితరులతో కలిసి డిప్యూటీ మేయర్ మంగళవారం సందర్శించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రజల నీటి సమస్యను పరిష్కరించడానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలలో తాగునీటి కోసం రిజర్వాయర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుర్మల్‌గూడ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో దాదాపుగా నాలుగు వేల కుంటుంబాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కోట్లాది నిధులతో మంచి నీటి సదుపాయం కల్పించారని గుర్తు చేశారు. ఈనెల 21న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి నీటి సమస్య గురించి ప్రస్థావించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఆదేశానుసారం అధికారులు నీటి సరఫరా చేయడానికి సానుకూలంగా స్పందించారన్నారు. పేదల కాలనీల్లో తప్పని సరిగా మంచి నీటి సరఫరా చేయాలని, కాలనీలో ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయబోతున్నారని గుర్తు చేశారు.

డిగ్రీ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

- ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోష్ణప్రభ

హయత్‌నగర్, జూన్ 25: హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోష్ణప్రభ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరడానికి దోస్త్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే సీటు పొందిన విద్యార్థులు అన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టు చేయాలన్నారు. దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో విద్యార్థులకు ఏదైనా సాంకేతిక ఇబ్బంది తలెత్తితే కళాశాలలోని సహాయక కేంద్రం ద్వారా పరిష్కారం పొందవచ్చన్నారు. డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ కోసం జూన్ 19 నుంచి మూడో విడత నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, వెబ్ ఆప్షన్లు జూలై 3 వరకు ఇవ్వచ్చని తెలిపారు. బీఏ, బీకామ్, బీఎస్సీతోపాటు గతేడాది నుంచి బీబీఏ కోర్సు ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో విద్యార్థులు చదువుకుంటేనే ఉపాధి పొందుటకు మంచి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని సౌకర్యాలు కలిగిన కళాశాలలో డాక్టరేట్, నెట్, సెట్ కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ బోధన జరుగుతుందని తెలిపారు. విశాలమైన కళాశాల ప్రాంగణం, లైబ్రరీ, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాలతో పరిపుష్టమై విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మరిన్ని వివరాల కోసం దోస్త్ కోఆర్డినేటర్ అమరేందర్ రెడ్డి సెల్.9441065762, దోస్త్ టెక్నికల్ అసిస్టెంట్ వినయ్‌కుమార్ సెల్.9666338001 లో సంప్రదించాలని కోరారు.

బడంగ్‌పేట డిగ్రీ కళాశాలలో..

బడంగ్‌పేట, జూన్ 25: బడంగ్‌పేటలోని డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తీసుకునేందుకు దోస్తు ద్వారా అప్లై చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక ఒక ప్రకటనలో తెలిపారు. సకల వసతులతో పాటు అనుభవం కలిగిన సిబ్బందితో బోధన ఉంటుదని తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు అప్లై చేసుకోవాలని.. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల కోడ్ 12818 దోస్తు పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వారు అడ్మిషన్ల కోసం పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

అనాథ విద్యార్థులకు రూ.60వేల విరాళం

అనాథ విద్యార్థులకు రూ.60వేల చెక్కును అందజేస్తున్న రాజేశ్ తదితరులు

ఆర్కేపురం, జూన్ 25: ఆర్కేపురం డివిజన్ ఇన్‌కమ్ ట్యాక్స్ కాలనీకి చెందిన ఎస్.రాజేశ్ సతీమణి సృజన పుట్టిన రోజు సందర్భంగా ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు రూ.60వేల చెక్కును గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్ సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ.. సమాజంలోని అనాథ విద్యార్థులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని సూచించారు.

వాయిదాడిన బీకాం ఆరో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 25 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో వాయిదా పడిన బీకాం ఆరో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షా తేదీని ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. 2017, 2018 బ్యాచ్‌లకు చెందిన రీ – అడ్మిషన్ తీసుకున్న అభ్యర్థులకు ఈ నెల 13న నిర్వహించాల్సిన పరీక్షను వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ పరీక్షను తిరిగి వచ్చే నెల 2న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

ఐదేండ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 25: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 2వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

బస్సు పాసుల జారీకి 43 కేంద్రాలు

సిటీబ్యూరో, జూన్25(నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో 43 బస్సు పాస్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఈడీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగులు, జేఎన్‌టీయూ విద్యార్థుల కోసం కొత్తగా జేఎన్‌టీయూ బస్టాపులో బస్సు పాస్ కౌంటర్ తెరిచామని చెప్పారు. ఈ కేంద్రాలు ఉదయం 6:30నుంచి రాత్రి 8:15 గంటల వరకు సేవలందిస్తాయన్నారు. గ్రీన్ మంత్లీ ఏసీ బస్సు పాస్‌లు కూడా జారీ చేస్తున్నట్టు వివరించారు. కాగా డిమాండ్ దృష్ట్యా మొబైల్ వెహికిల్ బస్సు పాస్ సేవలను కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

బోనాలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

ఆలయ కమిటీ ప్రతినిధులకు సూచనలు చేస్తున్న సైదాబాద్ మండల తాసీల్దార్ జయశ్రీ

సైదాబాద్, జూన్ 25 : ఆషాఢ మాసం మహంకాళి బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని సైదాబాద్ మండల పరిధిలోని ఆలయ కమిటీ ప్రతినిధులతో మండల తాసీల్దార్ జయశ్రీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అందుకు అవసరమైన నిధులను కేటాయించిందన్నారు. ఆలయాల వద్ద నెలకొన్న సమస్యలను, భక్తులకు కలుగుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, అదే విధంగా అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సూచించాలని తెలిపారు. ఆలయాల కమిటీ ప్రతినిధులు బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించటానికి తగు చర్యలు తీసుకోవాలని, పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

తాసీల్దార్ వేణుగోపాల్‌ను సత్కరిస్తున్న ఆలయ అధికారులు

ఆర్కేపురం, జూన్ 25: ఖిల్లా మైసమ్మ దేవాలయంలో నిర్వహించనున్న బోనాల జాతర సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం సరూర్‌నగర్ తాసీల్దార్ వేణుగోపాల్ ఖిల్లా మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి.. బోనాల జాతర ఏర్పాట్లపై దేవాదాయ ధర్మదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమిషనర్ శేఖర్‌తో చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ కుమార్, దేవాలయ కార్యనిర్వాహధికారి మురళీకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన గణపతి హోమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, వేదపండితులు ఎస్.భార్గవ శర్మ, చంద్రకాంత్ శర్మ, అర్చకులు కందాళ సంతోష్‌కుమార్, జి.శ్రీనివాస్, లక్ష్మణ్, ఆలయ ధర్మకర్తలు, భక్తులు
– చంపాపేట, జూన్ 25

ఆర్కేపురం డివిజన్‌లోని కుర్తాళం పీఠం వారాహి సమేత పత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో వారాహి దేవి నవరాత్రులు జూలై 6 నుంచి 14వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ ఆవరణంలో నవరాత్రుల కరపత్రాలను భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఇతర వివరాలకు 89777 88066లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఠల్‌శర్మ, సాయికుమార్ శర్మ, అరుణ, హేమ, విజయలక్ష్మి, సుగుణ, భవాని, అవనిక తదితరులు ఉన్నారు.
– ఆర్కేపురం, జూన్ 25

గడ్డిఅన్నారం డివిజన్ కోదండరాంనగర్‌లోని అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న స్వామి వారి కల్యాణం.. పాల్గొన్న భక్తులు

కన్నుల పండువగా కల్యాణం

ఎల్బీనగర్, జూన్ 25: గడ్డిఅన్నారం డివిజన్‌లోని కోదండరాంనగర్ అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా మంగళవారం స్వామి వారి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలతో కోదండరాంనగర్ పుర వీధులన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కల్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బిచినేపల్లి లక్ష్మినర్సింహారావు, కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి నర్సింహ, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, నారాయణమూర్తి, లక్ష్మణరావు, రామకృష్ణయ్య, జగన్మోహన్‌రెడ్డి, పాల్తి శ్రీనివాస్, ఎస్టిచారి, సత్యనారాయణ మూర్తి, సూర్యనారాయణరెడ్డి, మురళీధర్‌చార్యులు ప్రధాన పూజారి కారంపూడి వెంకటవరదాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

దిల్‌సుఖ్‌నగర్‌లోని గడ్డిఅన్నవరక్షేత్రంలోని వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల్లో పారాయణం వినిపిస్తున్న పద్మావతి. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు

ఎల్బీనగర్, జూన్ 25: దిల్‌సుఖ్‌నగర్‌లోని గడ్డిఅన్నవర క్షేత్రంలో వెలసిన వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సుదర్శన హోమం నిర్వహించారు. కొండూరు పద్మావతి పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వూర నర్సింహ గుప్తా, మాజీ చైర్మన్ సూరిశెట్టి వీరేశం, బచ్చు సత్యనారాయణ, పాల్తీ శ్రీనివాస్, చిదర నాగేందర్, ప్రొద్దుటూరి కుమారస్వామి, వక్కలంక శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ రోడ్లకు బదులుగా ఫ్లైఓవర్లు నిర్మించాలి

పనామా, సుష్మా చౌరస్తాలో అండర్‌పాస్ రోడ్ల స్థానంలో ఫ్లైఓవర్లు నిర్మించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జూన్ 25: ప్రజల అభిష్టం మేరకు పనామా చౌరస్తా, సుష్మా చౌరస్తాల్లో అండర్‌పాస్ రోడ్లకు బదులుగా ఫ్లైఓవర్ నిర్మాణాలను జరపాలని రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా విజయవాడ నేషనల్ హైవేలోని సుష్మ, పనామా చౌరస్తాల్లో అండర్‌పాస్ రోడ్ల నిర్మాణాలు జరపవద్దంటూ మంగళవారం జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పనామా చౌరస్తాలో ఆందోళన చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చింతలకుంటలోని దుర్గావిలాస్ నుంచి ఆటోనగర్ వరకు నిర్మిస్తున్న అండర్‌పాస్ రోడ్డు పనుల్లో భాగంగా రోడ్డును మట్టితో ఎత్తును పెంచడం వలన ఇరు వైపులా ఉన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతే కాకుండా అండర్‌పాస్ వలన మన్సూరాబాద్, సహారాస్టేట్స్ రోడ్డు మార్గంలో కాలనీలకు కనెక్టివిటీ లేకుండా పోతుందని దీని వలన సుమారు 50 కాలనీల ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. ప్రజల కోరిక మేరకు అండర్‌పాస్ రోడ్ల స్థానంలో పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్లు నిర్మించాలని కోరారు. ఈ విషయాన్ని త్వరలో స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్తామని.. రాష్ట్ర ప్రభుత్వం సైతం సమస్య తీవ్రతను గుర్తించి కేంద్రం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలు, వ్యాపారుల ఇబ్బందులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్‌రెడ్డి, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, నాయకులు అంజన్‌కుమార్, తడకమళ్ల విజయ్‌కుమార్, నాంపల్లి రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవాలి

కందుకూరు, జూన్ 25 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను దాతలు ఆదుకోవాలని ఎంపీటీసీ రేఖాబాబురావు తెలిపారు. మండల పరధిలోని గుమ్మడవెల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు బండారు అలివేల ఉచితంగా నోట్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఏఏపీసీ చైర్మన్ శోభ, మాజీ ఉప సర్పంచ్ జీవిత మహేందర్, హెచ్ఎం ధర్మానాయక్, ఉపాధ్యాయులు బాల్‌రాజ్, శ్రీకాంత్, విజయ, దుర్గ, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

కందుకూరు, జూన్ 25 : గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. కందుకూరు గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలు కలిసికట్టుగా ఉంటూ.. అభివృద్ధి కోసం కృషి చేయాలని చెప్పారు. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుందని అందుకోసం అధికారులకు సమస్యలను విన్నవించి పరిష్కరించుకోవాలని కోరారు. గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించాలని కోరారు. గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంపీడీఓ సరిత, ఎంపీఆర్ఓ విజయలక్ష్మి, మార్కెట్ యార్డు చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేందర్ గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.